డబ్బులు రావట్లేదని ఉపాధి కూలీల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న కూలీలు

నవతెలంగాణ-నిజాంసాగర్

ఉపాధి కూలీ డబ్బులు రాలేవని ఆవేదన వ్యక్తం చేస్తూ కూలీలు పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నిజాంసాగర్ మండలంలోని గొర్గల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. చేసిన పనికి డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయకుకు వినతిపత్రం అందజేశారు. డబ్బులు రాని వారి వివరాలు ఎంపీవోకు, ఎంపీడీవోకు అందజేశానని కార్యదర్శి తెలిపారు. సమాచారం అందుకున్న ఎంపీడీవో జీపీకి చేరుకొని కూలీలను సముదాయించారు. కూలీ డబ్బులు ఖాతాల్లో త్వరలో జమ అవుతాయని తెలపడంతో వారు ఆందోళన విరమించారు.

కొలతల ప్రకారం పని చేయించాలి


మాట్లాడుతున్న ఏపీడీ

నవతెలంగాణ-జుక్కల్

ఉపాధి హామీ పనులను కొలతల ప్రకారం చేయించాలని ఏపీడీ వామన్‌రావు, ఏపీవో దత్తాద్రి తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎపివో, టీసీలతో మంగళవారం వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో కూలీల సంఖ్య పెంచాలని, కొలతల ప్రకారం పనిచేయించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడీవో శ్రీనివాస్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

బీజేపీని చిత్తుగా ఓడిస్తేనే

ప్రజాస్వామ్య సామాజిక న్యాయం

- కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించండి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ.జీవన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉన్నారని, ఐదు పర్యాయాలు శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేశారని, 2019 ఏప్రిల్ నుండి శాసనమండలి సభ్యులుగా పనిచేస్తున్నారని తెలిపారు. 40 సంవత్సరాలకు పైగా రాజకీయ జీవితంలో ప్రజల కోసం పని చేస్తున్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కొనసాగాలంటే బిజెపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

'గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేశామని చెబుతున్నారు. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉన్న ఒకే వ్యక్తి రాష్ట్రపతి. కానీ పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్స వానికి రాష్ట్రపతిని ఆహ్వానించలేదని. దేశాన్ని మతోన్మాదం వైపు నడిపించిన వ్యక్తికి భారతరత్న బిరుదు ఇవ్వడం, అతని ఇంటికి రాష్ట్రపతి వెళ్లి ప్రదానం చేయడం, ముఖ్యమంత్రులను కూడా ఈడి దాడులతో అరెస్టు చేయించి జైలు పాలు చేయడం మతోన్మద పాలనలో కొనసాగుతున్నాయి. గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేశారు. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళి సై తెలంగాణలో బిజెపి అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రచారం చేయడం ఇటువంటి సాంఘిక పద్ధతులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న బిజెపి అభ్యర్థిని ఓడించాలని' పిలుపునిచ్చారు.

కేంద్ర బడ్జెట్ లో విద్యకు కేటాయింపులు క్రమంగా తగ్గించడం, ప్రభుత్వ విద్యారంగా సంస్థలను నిర్వీర్యం చేయడం, కేంద్ర విశ్వవిద్యాలయాలలో ప్రజాస్వామ్య పద్ధతులు లేకుండా చేయడం తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేసి ప్రైవేటీకరణను వేగవంతం చేయడం ద్వారా అందరికీ విద్య అందే పద్ధతి లేకుండా చేస్తున్నారు. బడులను కళాశాలలను బాగు చేయకుండా విద్యా సంవత్సరం మొదటి నుండి చదువు చెప్పకుండా పరీక్షలు దగ్గరికి వచ్చిన తర్వాత పరీక్ష పే చర్చ కార్యక్రమం నిర్వహించడం మోడీకే చెల్లిందని అన్నారు. ప్రస్తుత ఎంపీ ధర్మపురి తల తోక లేకుండా మాట్లాడే తీరు చూసామని ,ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీలులు, రాజ్యాంగం రక్షించబడే వారందరూ టి జీవన్ రెడ్డి గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా కో కన్వీనర్ షేక్ హుస్సేన్, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఈవిఎల్ నారాయణ, నియోజకవర్గ కన్వీనర్ మూగ ప్రభాకర్, డివిజన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాబా గౌడ్ కార్యదర్శి కృష్ణ గౌడ్, న్యాయవాది కృష్ణయ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులు ప్రదీప్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఒట్టు పెట్టుడు.. కేసీఆర్‌ను తిట్టుడు


కేసీఆర్‌తో ఓ అభిమాని సెల్ఫీ

- రేవంత్‌రెడ్డి పని ఇదే
- హామీల ఊసు లేదు.. పాతవి కూడా అమలు చేయట్లే
- కామారెడ్డి జిల్లా ఉండాలంటే గాలి అనిల్ కుమార్ గెలవాలే
- జనధన్ ఖాతాల్లో 30 లక్షలు పడ్డాయంట కదా..?
- కామారెడ్డి కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్

నవతెలంగాణ-కామారెడ్డి

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి గతంలో తాము అమలు చేసిన పథకాలను సైతం అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఊర్లకు వెళ్లి ఒట్టు పెట్టుడు.. కేసీఆర్‌ను తిట్టుడు తప్పితే ఆయనకు ఇంకేమీ తెలవడం లేదని ఎద్దేవ చేశారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. రైతుబంధు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని,

యువ వికాసం పేరుతో నిరుద్యోగులకు 4000, గృహ వికాసం కింద ఐదు లక్షలు, మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయలు మాత్రమే రుణమాఫీ చేస్తోందని రైతులందరూ వెళ్లి బ్యాంకులో రుణాలు తెచ్చుకోవాలన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు చేయలేదన్నారు. ఆడపడుచులకు స్కూటీలు కొనిస్తానని చెప్పి లూటీలు చాలు చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా కరెంటుకి కొదవ లేకుండా ఉండేదని ఏ ఒక్క పొలం కూడా కరెంటు వల్ల ఎండిపోలేదన్నారు. అలాంటిది కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కటక బంద్ చేసినట్లుగా కరెంట్ కట్ అవుతుందన్నారు. తెలంగాణలో విద్యుత్ కొరతతో వెయ్యికోట్ల పరిశ్రమ తెలంగాణకు రావాల్సింది మద్రాస్ కు తరలిపోయిం దన్నారు. ఎంతోమంది త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ కామారెడ్డికి చెందిన పోలీస్ కిష్టయ్య పిస్టోలుతో కాల్చుకొని చనిపోయాడని అలాంటి యువకులు ఎందరో చనిపోయారని అలాంటి వాళ్ళ ఏర్పడిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కామారెడ్డి గడ్డ ఉద్యమాల గడ్డ అని కామారెడ్డి ప్రజలకు మేధాశక్తి ఎక్కువని మీరు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా చూడాలన్నారు.

కామారెడ్డి జిల్లా ఉండాలంటే గాలి అనిల్ కుమార్ గెలవాలని, నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా దేశ ప్రధానిగా పనిచేస్తున్నాడని, 30 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. దేశం ఇప్పటికే చాలా దెబ్బతిన్నది అన్నారు. ఎగుమతులు దిగుమతులు తగ్గిపోయినాయి మేకిన్ ఇండియా ఏమైంది, డిజిటల్ ఇండియా లో ఏం జరిగింది, అచ్చేదిన్ రాలేదు కానీ సత్తేనాశ్ దిన్ మాత్రం వచ్చిందన్నారు. జన్‌ధన్ యోజనలో ఎంతమందికి ప్రయోజనం జరిగిందని, కామారెడ్డి ప్రజలకు ఇక్కడ బిజెపి గెలిచిందని ప్రతి ఒక్కరు అకౌంట్లోకి 30 లక్షలు వేశాడట కదా అని ఎద్దేవ చేశారు. మీకు ఎవరికైనా వచ్చాయా అని ప్రజలను ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్నాడు ఎక్కడ రైతుల ఆదాయం రెట్టింపు చేశాడని అన్నారు. ఇలాంటి హామీలు ఇప్పటివరకు 150 ఇచ్చాడని ఎక్కడ ఏమి అమలు కాలేదు అన్నారు.


కార్నర్ మీటింగ్‌కు హాజరైన జనం, కార్యకర్తలు, నాయకులు


కార్నర్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న కేసీఆర్


ఇందల్‌వాయి టోల్‌ప్లాజా వద్ద స్థానికులతో మాటామంతి

నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

- సీఎం ప్రచారం నేపథ్యంలో వాహనాదారుల దారి మళ్లింపు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలో నేటి సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో, కార్నర్ మీటింగ్ ఉన్నందున ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు సీపీ కల్మేశ్వర్ మంగళవారం తెలిపారు. ఆ సమయంలో వాహనదారులు సహకరించాలని, పులాంగ్ చౌరస్తా నుండి నగరంలోనికి వచ్చే సాధారణ వాహనాదారులు ఆర్.అర్. ఎక్స్ రోడ్డు, వర్ని చౌరస్తా, బోధన్ బస్టాండ్, గాంధీ చౌక్ వరకు చేరుకోవచ్చు అని, కంఠేశ్వర్ వైపు నుండి వచ్చే సాధారణ వాహనాదారులు ఎన్.టి.ఆర్. టి జంక్షన్, రైల్వే స్టేషన్, ఫ్లై ఓవర్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ కు చేరుకోవచ్చని అని తెలిపారు.

బోధన్ వైపు నుండి వచ్చి, పోయే వాహనాలను అర్సాపల్లి రైల్వే గేటు మీదుగా కొత్త కలెక్టరేటు వైపు నుండి ఖానాపూర్ ఎక్స్ రోడ్డు, దుబ్బ చౌరస్తా, శివాజీ చౌరస్తా, ఫ్లై ఓవర్. ఆర్.టి.సి బస్ స్టాండ్ వరకు చేరుకోవాలని తెలిపారు. హైదరాబాద్ వైపు నుండి వచ్చి, పోయే వాహనాలను కంఠేశ్వర్ బైపాస్ నుండి కొత్త కలెక్టరేటు వైపు నుండి ఖానాపూర్ ఎక్స్ రోడ్డు, దుబ్బ చౌరస్తా ,శివాజీ చౌరస్తా, ఫ్లై ఓవర్, ఆర్.టి.సి బస్ స్టాండ్ వరకు చేరుకోవాలని సూచించారు.

ఆర్మూర్ వైపు నుండి వచ్చి, పోయే వాహనాలను కంఠేశ్వర్ బైపాస్ నుండి కొత్త కలెక్టరేటు వైపు నుండి ఖానాపూర్ ఎక్స్ రోడ్డు, దుబ్బ చౌరస్తా, శివాజీ చౌరస్తా ఫ్లై ఓవర్, ఆర్.టి.సి బస్ స్టాండ్ వరకు చేరుకోవాలని, బాన్సువాడ వైపు నుండి వచ్చి, పోయే వాహనాలను వర్ని చౌరస్తా నుండి ఖిల్లా చౌరస్తా, బోధన్ బస్టాండ్, అర్సాపల్లి రైల్వే గేటు మీదుగా కొత్త కలెక్టరేటు వైపు నుండి ఖానాపూర్ ఎక్స్ రోడ్డు, దుబ్బ చౌరస్తా, శివాజీ చౌరస్తా, ఫ్లై ఓవర్, ఆర్.టి.సి బస్ స్టాండ్ వరకు చేరుకోవాలని సూచించారు. అనంతరం సాధారణ ట్రాఫిక్ పునరుద్ధరణ చేయబడును అని నగర ప్రజలు ఇట్టి విషయాన్ని పరిశీలనలో తీసుకొని మాతో సహకరించగలరని కోరారు.

నియంతపాలనను అంతమొందిద్దాం

- బీజేపీ మరోసారి వస్తే రిజర్వేషన్‌లు ఎత్తివేతే
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్‌లు అమలు
- ఏఐసీసీ సెక్రెటరీ విష్ణునాథ్
- 11న కామారెడ్డిలో ప్రియాంకగాంధీ సభ
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

నవతెలంగాణ-కామారెడ్డి

మోడీ నియంత పాలనను అంతమొందించి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొద్దాం. మరోసారి బీజేపీ వస్తే మన రాజ్యాంగం రద్దు అయ్యే అవకాశముంది. మన రిజర్వేషన్లు మనకు దక్కకుండా మనువాదుల కుట్ర జరుగుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని తప్పకుండా గెలిపించుకొని మన రిజర్వేషన్లను కాపాడుకునేందుకు

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దాం. 11న కామారెడ్డిలో జరగనున్న ప్రియాంకగాంధీ సభకు భారీ ఎత్తున యువతను తరలించి ప్రియాంక గాంధీ ఇచ్చే సందేశాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలి. యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదని' ఏఐసీసీ సెక్రెటరీ విష్ణునాథ్ అన్నారు. ఈనెల 10వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగాల్సిన ప్రియాంక గాంధీ సభ 11వ తేదీ ఉదయం 9:30 గంటలకు మార్చినట్టు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రియాంక గాంధీ సభను విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశం మంగళ వారమిక్కడ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రెటరీ విష్ణునాథ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సమన్వయకర్త కేరళ ఎంపీ రాజమోహన్ మాట్లాడారు.

అనంతరం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్నో అడ్డంకులు సృష్టించి పెన్షన్లు మిగిలిన వారికి రైతుబంధు పంట నష్ట పరిహారం రైతులకు అందకుండా అడ్డంకుల సృష్టించారన్నారు. ఎలక్షన్ కమిషన్ పర్మిషన్ ఇవ్వడం ద్వారా ప్రతిపక్షాలకు చెంపపెట్టు సమాధానం దొరికిందనీ, సీఎం రేవంత్ రెడ్డి అధికారుల ఆదేశించి వెంటనే ఉద్యోగులకు జీతభత్యాలు, పెన్షన్లు, రైతుబంధు, నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారన్నారు. ఇందిరమ్మ ప్రతిరూపమైన మన ప్రియాంక గాంధీ కామారెడ్డికి వచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ గ్రామాల నుండి భారీగా తరలిరావలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పండ్ల రజు, చాట్ల రాజేశ్వర్, కామారెడ్డి మాజీ జెడ్పిటిసి నిమ్మమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-జుక్కల్/నాగిరెడ్డిపేట్

మండలంలోని బంగారుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజుపటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్వార్ వినోద్ ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు సంజీవ్ పాటిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా వివి ప్యాడ్ వినియోగించే విధానాన్ని ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ఐదింటిని ముఖ్యమంత్రి అమలు చేసి చూపించారని, రాబోయే రోజుల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మణ్ పాటేల్, మారుతి అడే, ప్రసాద్, జ్ఞాను, అస్పత్వార్ అరుణ్, గాయక్వడ్ విఠల్, తుదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమామ్, బాషు మియాతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రీ-ఎంగేజ్ చేయకుండా ఎన్నికల విధులా..?



- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పీటీఐలు
- ప్రతేడాదీ ఒక నెల వేతనం కోల్పోతున్నట్టు ఆవేదన
- డ్యూటీలో లేనివారితో ఎన్నికల విధులు ఎలా నిర్వర్తిస్తారని ప్రశ్నిస్తున్న పీటీఐలు

నవతెలంగాణ-బోధన్

సాధారణంగా ఎన్నికల నిర్వహణ విధులకు ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కేటాయిస్తుంటారు. ప్రభుత్వ విధులకు దూరంగా ఉన్న వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచుతారు. అయితే అందుకు భిన్నంగా తమకు ఎన్నికల విధులు ఎలా కేటాయిస్తారని విద్యాశాఖలోని పీటీఐ (పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్‌లు)లు ప్రశ్నిస్తున్నారు. ప్రతేడాది స్కూళ్లకు సెలవు పడగానే ఏప్రిల్ 23న తమను విధులనుండి రిలీవ్ చేస్తూ, జూన్ 12న పాఠశాలలు పున్హ ప్రారంభం సందర్భంగా విధులలో తీసుకోవడానికి రీఎంగేజ్ చేస్తున్నారని, దీని వల్ల తాము వేతనం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను రెగ్యూలర్ చేస్తామని హామీ ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పుడు ఎన్నికల విధులు ఎలా కేటాయిస్తారని ప్రశ్నిస్తున్నారు.

ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిని ఎంపిక చేసి విధులు కేటాయించారు. కానీ ప్రభుత్వం ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులలో అందులో సగం మంది కాంట్రాక్ట్ ఉద్యోగం కోల్పోయిన వారే ఉండడం గమనార్హం. విద్యాశాఖలోని సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు ప్రాతిపదికన పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఇన్స్టక్టర్లకు ప్రభుత్వం ఎన్నికల విధులను వేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 96 మంది పీటీఐలు ఉన్నారు. అంత వరకు బాగానే ఉంది. కానీ ప్రస్తుతం కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తున్న టీటీఐలు వారు ఏప్రిల్ 23వ తేదీ నుంచే ఉద్యోగం కోల్పోయి నిరుద్యోగులుగా మారారు. తమను ఒక నెల రోజుల పాటు నిరుద్యోగులను చేసి ఎన్నికల విధులు ఎలా కేటాయించారని వారు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం తమను ప్రతి సంవత్సరం పాఠశాల చివరి రోజు ఏప్రిల్ 23న తమను విధులనుండి రిలీవ్ చేస్తుందని, అలాగే జూన్ 12న పాఠశాలలు పున్హ ప్రారంభం సందర్భంగా విధులలో తీసుకోవడానికి రీఎంగేజ్ చేస్తుందని వారు అంటున్నారు. కానీ ప్రభుత్వ నిర్ణయం మేరకు తాము ఉద్యోగం కోల్పోయి నిరుద్యోగులు మారామని ఈ సమయంలో అధికారులు తమకు ఎన్నికల విధులు చేయాలంటూ ఆర్డర్లు అందించారని తాము ఉద్యోగంలో కొనసాగితే ఎన్నికల విధులు నిర్వహించడానికి తమకు అభ్యంతరం లేదని, కాని ప్రస్తుతం ఉద్యోగం కోల్పోయి ఉన్న తాము ఎన్నికల విధులు ఎలా నిర్వహించాలంటూ అయోమయానికి గురవుతున్నారు.

గత కొన్ని సంవత్సరాల నుండి తమను పాఠశాల చివరి దినం నాడు రిలీవ్ చేసిన వెంటనే తక్షణమే తిరిగి రీ ఎంగేజ్ చేయాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చిన తమకు ప్రభుత్వం న్యాయం చేయడం లేదని వారు వాపోతున్నారు. దాంతో తాము మే నెల వేతనం కోల్పోవలసి వస్తుందని, తమకు ఉద్యోగ భద్రత లేక చాలీచాలని వేతనంతో ఇబ్బందులు పడే పరిస్థితులు ఉందని అంటున్నారు. ఈ క్రమంలో తమను ఎన్నికల విధులకు ఉపయోగించడం ఎంతవరకు సమంజసమని వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖలోని ఇప్పటికే పలు శాఖల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం రి ఎంగేజ్ చేసిందని కానీ తమను రీఎంగేజ్ చేయడం లేదని వారు తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత లేక రీ ఎంగేజ్ లేక నిరుద్యోగులుగా ఉన్న తమను అధికారులు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరుతున్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని ,వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చారని ఆయిన ముఖ్యమంత్రి సైతం తమ సమస్యలను పట్టించుకోలేదని వారు అంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ ఉద్యోగాలను రీఎంగేజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | మే 08, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ అధినేతను కలిసిన ఎంపీపీ


కేసీఆర్‌ను కలిసిన ఎంపీపీ

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ మంగళవారం కామారెడ్డిలో నిర్వహించే రోడ్డుషోకు వెళ్తున్నారు. ఈసందర్భంగా హైవేపై కొద్దిసేపు రోడ్డు పక్కన ఓ హోటల్ వద్ద టిఫిన్ చేసే క్రమంలో ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి కలిసి స్వాగతం పలికారు.

గారడి వేషాలతో బీరప్ప కల్యాణోత్సవం


బీరప్ప కల్యాణంలో పాల్గొన్న కుర్మకులస్తులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలో చిక్లి గ్రామంలో కుర్మ కులస్థుల ఆరాధ్య దైవమైన బీరప్ప కళ్యాణోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీరయ్య కామరాతులకు, అక్క మహంకాళికి పట్టు వస్త్రాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. వేలాదిగా భక్తజనం హాజరై పసుపు బండారులతో పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ ప్రకారం గ్రామంలోని కులస్తులు ఇంటికి ఒక్క పొట్టేలు చొప్పున బలిచ్చి గావులతో , కడలు బోనాలతో కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాగవెల్లి గారడీ వేషాలతో బీరప్ప కళ్యాణోత్సవం ముగిసింది. కార్యక్రమంలో కుర్మ కుల పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు

మిత్రుని వైద్యం కోసం పూర్వ విద్యార్థుల ఆపన్నహస్తం


ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

నవతెలంగాణ-ఏర్గట్ల

పోచంపాడ్ గ్రామానికి చెందిన 1999-2000లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి ఇస్మాయిల్ అనే వ్యక్తికి ఆక్సిడెంట్ అవ్వడంతో తాళ్ళ రాంపూర్‌కు చెందిన 1999-2000 బ్యాచ్ విద్యార్థులు ఆపన్న హస్తం అందించారు. తమ వంతుగా వారు తయారు చేసుకున్న ఫ్రెండ్స్ హెల్ప్ ఫౌండేషన్ ద్వారా 31 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోచంపాడ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకుని తిరిగి ఎవరి ఇండ్లకు వారు వెళ్ళే సమయంలో ఇస్మాయిల్ అనే పూర్వ విద్యార్థికి ఆక్సిడెంట్ అయ్యిందని, ఆసుపత్రిలో జాయిన్ చేస్తే వైద్యులు అతనికి బ్రెయిన్ సర్జరీ చేయాలన్నారని తెలిపారు. తమవంతుగా 31 వేల రూపాయలు అందించామని అన్నారు. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునే వారు 7036383857 నంబర్‌కు గూగుల్ పే గాని ఫోన్ పే ద్వారా గాని ఆర్థిక సహాయం అందించి ఇస్మాయిల్ ప్రాణాలు కాపాడాలని కోరారు.

సేవభావం అలవాటు చేసుకోవాలి


బుద్ధుని జీవిత చరిత్ర పుస్తకాలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

నవతెలంగాణ-మోర్తాడ్

సేవాభావం అలవాటు చేసుకోవాలని, ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కరుణ ట్రస్ట్ చైర్మన్ మహేష్ తెలిపారు. కరుణ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పలువురికి బుద్ధుని జీవిత చరిత్ర పుస్తకాలను అందజేసినట్టు తెలిపారు. మండలంలోని శెట్పల్లి గ్రామంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ అనాథలకు నిరుపేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశామన్నారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలోని పలువురికి పుస్తకాల అందించినట్లు సీనియర్ ఉపాధ్యాయుడు పెగడ ముత్తెన్న అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజ గంగారం, నరేందర్, రాజేందర్, ట్రస్ట్ సభ్యులు నరసయ్య ,చిరంజీవి, సతీష్, రాజు ,జగన్ తదితరులు పాల్గొన్నారు.

అరవింద్‌ను ఓడించండి

- రైతు ఐక్యకార్యాచరణ కమిటీ
- కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పసుపు రైతులను మోసం చేసిన బిజెపి అభ్యర్థి అరవింద్‌ను ఓడించండి అంటూ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు, సీనియర్ న్యాయవాది మహేందర్ రెడ్డి, బి దేవారం అన్నారు. ఈమేరకు మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి తనను గెలిపిస్తే ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు సాధించి పెడతానని ఎమ్మెస్పీ జాబితాలో పదిహేను వేల రూపాయలు మద్దతు ధర ప్రకటిస్తారని... ఎర్ర జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చేపడతారని 100 రూపాయల బాండ్ పేపర్ మీద అంబేద్కర్ చౌరస్తాలో రాసి ఐదు సంవత్సరాలు గడిచిన అతి లేదు గతి లేదని సీనియర్ న్యాయవాది మహేందర్ రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నాడు ఉద్యమించిన రైతులపై కుట్రపూరితంగా పెట్టిన కేసులు నేటికీ కొనసాగుతున్నా కేసులు రద్దు విషయం కూడా అరవిందు పట్టించుకోలేదని అన్నారు. గి మరోసారి మోసం చేయడానికి దేశ ప్రధాని చేతనే అబద్ధాలాడించారని తెలిపారు. ఇప్పటికైనా పసుపును ఆహార దినుసుగా పరిగణించి 15000 మద్దతు ధరతో ఎమ్మెస్పీ జాబితా చేర్చాలని డిమాండ్ చేశారు.. ఆడిన మాట తప్పినందుకు అరవింద్ ను ఓడించాల్సిందిగారైతాంగానికి పిలుపునిచ్చారు. మరో కన్వీనర్ లింగారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కాపాడాలంటూ ఢిల్లీలో చేపట్టిన ఉద్యమాన్ని విరమింప చేయడానికి దేశ ప్రధాని రైతులకు క్షమాపణ చెప్పి రాతపూర్వక హామీ ఇచ్చి హామీ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. మంథని గంగారాం మాట్లాడుతూ రైతుల్లో పసుపుబోర్డు గెజిట్ పట్ల విశ్వాసం లేకపోవడంతో మరోసారి దేశ హోం మంత్రి అమిత్‌షాను రప్పించి నిజాంబాద్ లోని పసుపు బోర్డునుఏర్పాటు చేయిస్తామని వాగ్దానం తిరిగి చేయించారని తెలిపారు. రైతులపై పెట్టిన కేసులు అన్నిటిని రద్దు చేయాలని... తిరిగి మరోసారి మోసపోకుండా బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆకుల గంగారాం.. శ్రీనివాస్ రెడ్డి, స్వామి యాదవ్, సుర్బియాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ అందజేత



నవతెలంగాణ-మెండోర

మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన కొలిప్యాక.సౌందర్య ఆదివారం ఆర్టీసీ బస్ లో ఆర్మూర్ నుండి స్వగ్రామానికి వచ్చే క్రమంలో సెల్ ఫోన్ పోగొట్టుకుంది. దీంతో మెండోర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఒక్క రోజులో వెతికి ఫోన్‌ను బాధితరాలు సౌందర్యకు అప్పగించారు. దీంతో ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, చరణ్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కార్మిక వ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి అని సిఐటియు ఆధ్వర్యంలో బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.మంగళవారం నిజామాబాద్ అర్బన్‌లో బీడీ ప్యాకింగ్ సెంటర్లలో బీడీ కార్ఖానాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక 44 కేంద్ర కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసిందని నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసారని విమర్శించారు. బిజెపి 10 సంవత్సరాల కాలంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అంటూ మోసం చేసిందన్నారు బీడీ పరిశ్రమను కొల్లగట్టే కోప్టా చట్టాన్ని తీసుకువచ్చి బీడీ కార్మికులకు పని లేకుండా చేసిందని తెలిపారు. మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీడీ పరిశ్రమను లేకుండా చేస్తుందని అన్నారు. జీవిత బీమా ఎల్ఐసి జిఐసి బిఎస్ఎన్ఎల్ రైల్వేలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, రహదారులు, విద్యుత్, బొగ్గుబావులు, ఓడరేవులను విమానాశ్రయాలు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు. దేశ సమైక్యతకు సార్వభౌమత్వానికి ఫెడరలిజానికి నష్టం చేసే విధానాలను బిజెపి అనుసరిస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే బిజెపిని ఓడించండి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి అని అన్నారు. కార్యక్రమంలో సాయ గౌడ్, సాయిలు, మొహమ్మద్ ఖాన్, మోహన్, లక్ష్మి, విజయ, అనిత తదితరులు పాల్గొన్నారు.


బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జీవన్‌రెడ్డి గెలుపుకోసం సహకరించండి

- కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి
- నర్సాపూర్, ఇనాయత్‌నగర్, కోనాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న టీ.జీవన్ రెడ్డిని గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని నర్సాపూర్, ఇనాయత్ నగర్ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కోనాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలన, పద్మశాలి, ముదిరాజ్ సంఘాల ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మద్దతు కోరారు. ఈ సందర్భంగా మానాల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మీద ఉంటుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 5 వాగ్దానాలను నెరవేర్చడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం, ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం, 30వేల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడం ద్వారా మరింత బలం పెరిగి మరింత అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ వచ్చిందని, కేవలం మతాల మధ్య చిచ్చులు పెడుతూ మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా బిజెపి ప్రభుత్వం పని చేసిందని విమర్శించారు. ఏ రోజు సామాన్య ప్రజల గురించి గానీ అణగారిన వర్గాల ప్రజల గురించి గానీ ఆలోచించిందేమీ లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేసింది కూడా ఏమీ లేదని ఆయన మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచి వారి నుండి జీఎస్టీ రూపంలో డబ్బును దోచుకుని మోడీ మిత్రులైన బడా వ్యాపారులు ఆదాని, అంబానీలకు కార్పొరేట్ రుణాలు మాఫీ చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి చెందుతుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంచ న్యాయాలు చేస్తుందని అందులో ముఖ్యమైనవి యువ న్యాయం ద్వారా చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. నారీ న్యాయం ద్వారా ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తామని, రైతు న్యాయం ద్వారా ప్రతి రైతుకు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని, శ్రామిక న్యాయం ద్వారా ఉపాధి హామీ కూలీలకు, ఇతర కార్మికులకు 400 ప్రతి రోజు కూలి చేస్తామని తెలిపారు. జనగణన చేసి ప్రతి వ్యక్తి, ప్రతి వర్గం యొక్క సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం కులగణన చేసి సామాజిక న్యాయం చేస్తామన్నారు. ఇవన్నీ జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు తీసివేస్తుందని తద్వారా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ అహంకారంతో రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్తున్నా బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటులో ఆయన గలం విప్పే విధంగా ఆయనకు బలం చేకూర్చాలని మానాల మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట రవి, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణురాజ్, గ్రామప్రజలు సంజీవ్, గణేష్, రాకేష్, నరేందర్, రమేష్, అనిల్, అశోక్‌రెడ్డి, అరుణ్, ఎన్ఎస్ యుఐ నాయకులు నిఖిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

ఈ ఎన్నికల్లో ప్రధాని మోడీని ఓడించండి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీని ఓడించండని బీడీ కార్మికులకు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బి.భూమన్న పిలుపునిచ్చారు పట్టణం లోని సైదాబాద్ లో గల యూనియన్ ఆఫీసులో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో రెండు లక్షల మంది బీడీ కార్మికులు తెలంగాణలో ఏడు లక్షల మంది దేశవ్యాప్తంగా కోటి 50 లక్షలు మందికి ఉపాధి కల్పిస్తున్న అతి పెద్ద పరిశ్రమ అయిన బీడీ పరిశ్రమ ప్రభుత్వాల నయా పైసా పెట్టుబడి లేకుండా కొనసాగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పొగాకు వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్న నెపంతో కోప్టా చట్టాన్ని తెచ్చి బీడీ పరిశ్రమ పూర్తిగా నిర్వీరం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ వల్ల ధరలు బాగా పెరిగి పొగాకు ఉత్పత్తులు పడిపోయి అమ్మకాలు లేక బీడీ పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. దీంతో పని లేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తాను అధికారంలోకి వస్తే పరిశ్రమలు పెట్టి మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పిన మోడీ మాటలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. బిజెపి నరేంద్ర మోడీని ఈ ఎన్నికల్లో ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు బి.సూర్య శివాజీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ పది సంవత్సరాల కాలంలో బీడి కార్మికుల సంక్షేమం కోసం ఏమి చేసింది లేదని కనీస పెన్షన్ పెంపుదల ఏం లేదని, సిబిటి వాళ్ల సిఫార్సులను పక్కన పెట్టారని అన్నారు. బీడీ పరిశ్రమపై జిఎస్టి పేర కోట్లాది రూపాయల సంపాదించుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఈఎస్ఐ గృహ నిర్మాణం కానీ కనీస సౌకర్యాలు కానీ కల్పించలేదని విమర్శించారు. బీడీ పరిశ్రమ దక్షణకై గాని లేదా పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కాని పని చేయని బిజెపి నరేంద్ర మోడీ మీ ఓడించాలని ఇండియా కూటమిని గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి జె.గంగాధర్, జిల్లా సహాయ కార్యదర్శి సుప్రియ, తదితరులు పాల్గొన్నారు .

దేశ వనరులను దోచుకునే పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలి

- బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై పోరాడింది అల్లూరి సీతారామరాజు
- 100వ వర్ధంతి సందర్భంగా నివాళి

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ సిటీ : దేశ వనరులను దోచుకునే పాలకులకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఐఎఫ్టీయూ ప్రధాన నగర కార్యదర్శి శివకుమార్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు 100 వ వర్ధంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీలు, గిరిజనులకు ప్రత్యేక చట్టాల కోసం పోరాటం చేశారని తెలిపారు. నేడు దేశంలో పాలకులు అడవి చట్టాలను ఉల్లంఘిస్తూ కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెడుతున్నారని, విదేశీ జపం చేస్తూ సామ్రాజ్యవాద పెట్టుబడిదారి దేశాలకు తొత్తులుగా వ్యవహరిస్తూ దేశ వనరులను అప్పనంగా దోచి పెడుతున్నారని అన్నారు. దేశంలో విద్యా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తీసుకువస్తున్నారని, విదేశీ సామ్రాజ్యవాద దేశాలకు అనుకూలంగా ఉన్నవారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జెల్ల మురళి ,దేవిక ,మనోజ్, రాజు, శంకర్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సీతారామరాజు విగ్రహానికి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బి.గంగారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి బి.భాస్కర్ హాజరై మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు నిర్మించిన మన్యం వీరుడని అన్నారు. అల్లూరి సీతారామరాజు కన్నకలలు పూర్తి కావాలంటే మరో స్వతంత్ర పోరాటం చేయాలని అన్నారు. హిందుత్వం పేరుతో ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో ప్రభుత్వరంగాలన్నిఆదనీ, అంబానిలకు దారాదత్తం చేయడం సిగ్గుచేటని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె.నారయణ, కట్టచిన్నసాయన్న, స్వామి, రాజరపుగంగారాం, రాజన్న, తదితరులు పాల్గొన్నారు

మాక్లూర్: మండలంలోని మాణిక్ బండార్ తండాలో ఏఐకేఎంఎస్ అధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ ఆదివాసులకు 9 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజనులు ఏజెన్సీ ప్రాంతాలలో కుబింగ్ నిలిపివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ అబ్బయ్య, మాలవత్ గంగాధర్, నాయీమ్, లక్ష్మణ్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో మతోన్మాద ఫాసిస్టు బీజేపీని ఓడించండి అని. సీపీఐ ఎంఎల్.మాస్ లైన్ నాయకులు రాజన్న అన్నారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కుమార్ నారాయణ భవన్‌లో మన్యం వీరుడు, భారత స్వాతంత్రోద్యమ నేత అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) సబ్ డివిజన్ నాయకులు రాజన్న, పిడిఎస్‌యు ఏరియా ప్రధాన కార్యదర్శి నిఖిల్ లమాట్లాడుతూ స్వాతంత్ర్యం, సమ సమాజం కావాలని సాయిధ పోరాట మార్గన్ని ఎంచుకొని మన్యంలో అలుపెరుగని పోరు సలిపిన వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. దేశంలో హిందూ మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ అల్లర్లు సృష్టిస్తు దళితులు ఆదివాసులపై హత్యాకాండ జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చుటకు కుటిలమైన ఎత్తుగడలతో ఈ ఎన్నికలలో ముందుకొస్తుందని వారన్నారు. ఈ సందర్భంగా మతోన్మాద బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, నాయకులు ఠాగూర్, రాజన్న, నజీర్ ప్రజా సంఘాల నాయకులు లింబాద్రి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు 100 వ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం రైతులకు నల్ల చట్టాలు, కార్మికులకు నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి ఇబ్బందుల పాలు చేసిందని తెలిపారు. ఎంఎల్ పార్టీ నాయకులు చిన్నయ్య మాట్లాడుతూ యువతను మద్యం మత్తులో ముంచి దేశ పరిస్థితులగురించి ఆలోచించకుండా చేస్తుందని అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండమీద నరసయ్య మాట్లాడుతు బ్రిటిష్ ముష్కరుల వెన్నులో వణుకు పుట్టించిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి జనార్ధన్ పెదకాపు, మాజీ ఎంపీటీసీ దండు నరసయ్య, ఎంపిటిసి సభ్యులు ముత్తన్న, యువజన సంఘం నాయకులు గంగాధర్, రజనీకాంత్ వీడిసి ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



నిజామాబాద్ సిటీ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు


సిరికొండ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు


మోపాల్ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
బుధవారం | మే 8, 2024 | www.navatelangana.com

గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం

- మండలాధ్యక్షులు ధరాస్ సాయిలు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్దామని మండలాధ్యక్షులు ధరాస్ సాయిలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ షెట్కార్ గెలుపు కోసం గ్రామాల్లో కార్యకర్తలతో మంగళవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దరాస్ సాయిలు మాట్లాడుతూ.. కార్యక్రమంలో పెద్ద తడగూర్ కాంగ్రెస్ నాయకులు ఈరన్న, అంతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇస్సన్నపల్లి, మద్దికుంట, రామారెడ్డి, రెడ్డిపేట్, కన్నాపూర్ తాండతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మద్దికుంటలో ఉపాధి హామీ కూలీల వద్ద బిఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. రామారెడ్డితో పాటు ఆయా గ్రామాల్లో చేతిగుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కర్‌ను గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జల లింగం, తోట లింగం, వడ్ల లక్ష్మయ్య, బసవపురం రాజాగౌడ్, కందూరి పెద్ద లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రతి పౌరుడూ ఓటు వేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఓటు హక్కును 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయడానికి 5కె రన్‌ను మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా ఇందిరాగాంధీ స్టేడియం వరకు 5కె రన్ కొనసాగింది. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు వజ్రాయుధం వంటిదని తప్పనిసరిగా ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి ఓటు వేయాలన్నారు. 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తానని సంకల్పంతో ప్రతి పౌరుడు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకోవాలి' అని సూచించారు. ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయని, ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయడానికి ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించిందని వెల్లడించారు. జాతి, కులం, మతాలకతీతంగా ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున వృద్ధులు, దివ్యాంగులను ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి, తిరిగి పంపించేందుకు రవాణా సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ 5కె రన్‌లో స్వీప్ నోడల్ అధికారి వెంకటేశం, జిల్లా అధికారులు నాగరాజు, వెంకటొరెడ్డి, సాయిలు, ఆర్కే విద్యా సంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజేందర్‌రావు, శ్రీకాంత్, ఎన్‌సిసి వాలంటీర్స్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి 5కె రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

ఆలయంలో ప్రత్యేక పూజలు..

- ఇంటింటా ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంటు స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం సలాబత్పూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు విన్నవిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని మళ్ళీ వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మకుండా తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేసి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా రథోత్సవాలు విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోనీ రథం గల్లీలో గల శ్రీ లక్ష్మీనారాయణ రథోత్సవాలను పార్టీలకు అతీతంగా విజయవంతం చేద్దామని పలువురు అన్నారు. ఈ నెల 23, 24 రెండు రోజులపాటు రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు గానూ శ్రీ లక్ష్మీనారాయణ నూతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ ఆవరణలో పలు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్ సందుర్వార్ హనుమాన్లు మాట్లాడారు. ఈ ఏడాది రథోత్సవాలు ఘనంగా జరిగేలా ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ మండలాధ్యక్షులు దరాస్ సాయిలు, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కంచిన్వార్ హనుమాన్లు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తెప్పవార్ తుకారం, పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ పటేల్, మూడు పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు.

బుద్దె రాజేశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ అభ్యర్థి


బుద్దె రాజేశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ అభ్యర్థి

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు బుద్దె రాజేశ్వర్ గత పది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. బుద్దె రాజేశ్వర్ మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి మంగళవారం సాలూరలో జరిగిన ఎన్నికల ప్రచార సభ అనంతరం ఆయన ఇంటికి వెళ్లి బుద్దె రాజేశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంచి రాజకీయ నాయకుడిని కోల్పోయామని ఆయన లేని లోటు తీర్చలేనిదని జీవన్‌రెడ్డి అన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసానిచ్చారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, స్థానిక నాయకులు ఇల్తెపు శంకర్, గాండ్ల రాజేశ్వర్, అల్లె రమేష్, జనార్ధన్, స్వామి గౌడ్, రాజగౌడ్, శివకాంత్ పటేల్, మైదపు నాగరాజు, బుయన్ సురేష్, నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

బీఎస్పీ పార్టీకి రామచందర్ రాజీనామా

నవతెలంగాణ-బోధన్

బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడిగా వివిధ హోదాలలో పనిచేసిన బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామానికి చెందిన హంప్రియాల రామచందర్ బహుజన్ సమాజ్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం తెలిపారు. బీఎస్పీ పార్టీలో బివిఎఫ్ కన్వీనర్‌గా, నియోజకవర్గ అధ్యక్షునిగా, సోషల్ మీడియా కన్వీనర్‌గా, జిల్లా ఈసీ మెంబర్‌గా నియమించి తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తన వ్యక్తిగత కారణాలతో బీఎస్పీకి రాజీనామా చేస్తున్నానని, తాను ఎక్కడ ఉన్నా బహుజన గొంతుకగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చైర్‌పర్సన్



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని పలు వాడలలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని దీన్ని ప్రజలు గమనించాలన్నారు. కామారెడ్డి పట్టణానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, బండారి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో కుటుంబ పాలన

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి

బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల నుంచి చేసిందేమి లేదని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కుటుంబ పాలన సాగించారని.. కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని దాంతో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు అయిందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎత్తొండ, యాద్గార్‌పూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేసి సమగ్ర పాలన అందజేస్తుందన్నారు. మన లక్ష్యం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధిని కోరుకుందామని తెలిపారు. గ్రామంలో కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తానని హామీనిచ్చారు. ఎత్తొండ క్యాంపులో గ్రామస్తులు ఏనుగు రవీందర్‌రెడ్డి ఆపి నిలదీశారు. కారు ఆపకుండా ముందు కదలడంతో మా ఓట్లు మీకు అవసరం లేదా..? అని గ్రామస్తులు ప్రశ్నించడంతో కారు ఆపి రవీందర్‌రెడ్డి గ్రామస్తులుతో మాట్లాడారు. సమస్యలు నెరవేరుస్తానని హామీనిచ్చారు. ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్, నాయకులు కొట్టం మనోహర్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, అరుణ్ కుమార్, సోమశేఖర రావు, మాజీ జెడ్పిటిసి శంకర్, డాక్టర్ వెనిగళ్ళ సునీల్‌కుమార్, బీమా సాయిరెడ్డి, నజీర్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణానికి చెందిన దేవునిపల్లి బీజేపీ పార్టీకి చెందిన 20 మంది యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు.

ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సదాశివనగర్

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించుకోవాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్ అశోక్ సింగ్ ప్రజలను కోరారు. ఓటు.. ప్రజల హక్కులను, విధులను, ఈ దేశ సమగ్రతను కాపాడడానికి భారత రాజ్యాంగం కల్పించిన పదునైన ఆయుధంగా గుర్తించుకోవాలని సూచించారు.

ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించిన వైద్య సిబ్బంది

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది మంగళవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడంతో ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బ నుంచి రక్షణ పొందడానికి బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో జిల్లా ఉప వైద్యాధికారిణి విద్య ఆధ్వర్యంలో డ్రైవర్లకు, కండక్టర్లకు, ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. డిపో మేనేజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలి

- జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు

నవతెలంగాణ-కామారెడ్డి

కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని తాత్సర్యం చేయకుండా వెంటనే లారీల నుంచి అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు రైస్ మిల్లర్ల యజమానులను ఆదేశించారు. మంగళవారం భిక్కనూర్, బీబీపేట్, పాల్వంచ మండలాల్లోని పలు రైస్ మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు రైస్ మిల్లులలో 10కి పైగా లారీలు వేచి ఉండడాన్ని గమనించి అన్‌లోడ్ వేగవంతం చేసినప్పుడే లారీలను కేంద్రాలకు తిప్పి పంపి తిరిగి లోడింగ్ చేసే అవకాశముంటుందని అన్నారు.

కొన్ని కేంద్రాలలో ధాన్యం తూకం వేసి తరలించడానికి లారీల కోసం వేసి చూస్తున్నారన్నారు. కాగా వర్షాలు పడే అవకాశముందని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో మిల్లులో ధాన్యం నిలువలకు అవసరమైన స్థలాన్ని సర్దుబాటు చేసుకుంటూ హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకోవాలని అన్నారు. లారీలు మిల్లులకు వచ్చిన మరుక్షణమే అన్‌లోడ్ చేసుకొని ట్రక్ షీట్ జారీచేయడంతోపాటు అకనాలెడ్జ్మెంట్ రసీదు అందించాలని ఆదేశించారు. భిక్కనూర్ మండలం జంగంపల్లిలోని శాకాంబరీ రైస్‌మిల్లులో 14 లారీలు వేచి ఉండగా వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని మిల్లర్‌ను ఆదేశించగా రోజు 15 లారీలను అన్‌లోడ్ చేసుకుంటున్నామని, వచ్చిన వాటిని వెంటనే దించుకుంటామని తెలిపారు. బీబీపేట్ మండలం జనగాంలోని మహేశ్వరి ఇండస్ట్రీస్ రైస్‌మిల్లులో 10 లారీలు వేచి ఉండగా, ఎస్కలేటర్ పాడయిందని, వెంటనే మరమ్మతులు చేపట్టి అన్‌లోడ్ చేసుకుంటామని మిల్లు యజమాని హామీ ఇచ్చారు. అదేవిధంగా బీబీపేట్‌లోని శ్రీనివాస ఆగ్రో ఇండస్ట్రీస్, పాల్వంచ మండలంలోని ఫర్దీపేటలో ఉన్న శ్రీ మణికంఠ రైస్‌మిల్‌ను సందర్శించి వెయిటింగ్‌లో 10 లారీల నుంచి ధాన్యం వెంటనే అన్‌లోడ్ చేసి ట్రక్ షీట్ జారీచేయవలసినదిగా డీఎస్ఓ ఆదేశించారు. బీబీపేట మండలంలోని జనగాం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించుటకు లారీల కోసం వేచి చూస్తున్నారని వెంటనే 2లారీలను కొనుగోలు కేంద్రానికి పంపవలసినదిగా లారీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.


సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు

బీబీ పాటిల్‌కు డిపాజిట్ రాకుండా ఓడించాలి

- ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య

నవతెలంగాణ-సదాశివనగర్

బిజెపి అభ్యర్థి బిబి పాటిల్‌కు డిపాజిట్ దక్కకుండా ఓడించాలని ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్, ఎస్‌సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో దళిత విభాగం మండల గ్రామ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అహంకారంతో మాట్లాడుతున్న మాటలకు బిజెపి నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. బిబి పాటిల్ ఆయన ఆస్తులను కాపాడుకోవడానికి మళ్లీ గెలిపించాలంటూ ప్రజల వద్దకు వస్తున్నాడని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి చూపించాలని అడుగడుగునా బీజేపీ నాయకులను అడ్డుకోవాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం దక్కాలంటే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం నగర్ మండల అధ్యక్షులు భూపెల్లి కవీన్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు సాయిలు, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్, సెక్రటరీ చీమన్ స్వామి అన్ని గ్రామాల ఎస్సీ విభాగం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సీ విభాగం అధ్యక్షులు మద్దెల భాగయ్య

బడుగు బలహీన వర్గాల

అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం


నవతెలంగాణ-రామారెడ్డి

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శేట్కర్ కూతురు గిరిజా షెట్కర్ అన్నారు. మండలంలోని రెడ్డి పేటలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లను పెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనిని, బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లను తొలగిస్తుందని అన్నారు. ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కర్‌ను గెలిపించాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, ఇన్చార్జ్ అధ్యక్షులు మద్దికుంట నర్సాగౌడ్, కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, సల్మాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నారెడ్డి మోహన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కంచర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ చంద్రకళ మాధవరెడ్డి, కుమ్మరి చంద్రం, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మరెడ్డి, గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ నాయకులు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, లింగారెడ్డి, సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో కేసీఆర్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ నిర్వహించుకొని మంగళవారం కామారెడ్డిలో జరగనున్న కార్నర్ మీటింగ్‌కు వెళ్తుండగా డిచ్‌పల్లి మండల కేంద్రంలోని క్రిష్ణ ప్రియా దాబా వద్ద సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు కేసీఆర్ బస్సు రాగానే పూల వర్షం కురిపించారు. బస్సు నుండే రహదారి వెంట ఉన్న వారందరి ధన్యవాదాలు తెలుపుతు కామారెడ్డికి ప్రయాణ మయ్యారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | మే 08 2024 | www.navatelangana.com

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా
హెలిప్యాడ్ స్థలం పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణంలో నేడు జరిగే భారీ ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కి వస్తున్న సందర్భంగా హెలిప్యాడ్‌కోసం స్థలాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, ఎంపీపీ పస్కా నరసయ్య, ఆర్మీ మాజీ మున్సిపల్ చైర్మన్లు సంజయ్ సింగ్ బబ్లు, పండిత్ పవన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నాభాయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగ గౌడ్, కౌన్సిలర్లు రింగుల భూషణ్, లిక్కి శంకర్, రవి గౌడ్ , పట్టణ నాయకులు రవికాంత్,చిట్టి రెడ్డి, ఎస్కే బబ్లు,రాజు భాయ్, పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

నేడు జీజీ కాలేజీలో జాతీయస్థాయి వర్క్‌షాప్



వర్క్‌షాప్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నేడు జీజీ కాలేజీలో జాతీయ స్థాయి వర్క షాప్ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ మంగళవారం తెలిపారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలోని వాణిజ్యశాస్త్ర విభాగం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజ్ (ఐపిఈ) హైదరాబాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోరుట్ల సంయుకగా కలిసి ఒకరోజు జాతీయ స్థాయిలు వర్క్ షాప్‌ను కెరీర్, హయ్యర్ ఎడ్యుకేషన్ ఆపర్చునిటీఎస్ ఫర్ గ్రాడ్యుయేట్స్ డిగ్రీ, పిజి పట్టభద్రులకోసం వారి "కెరియర్, ఉన్నత విద్యలో అవకాశాలు" అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనికి ముఖ్య అతిధిగా తెలంగాణా, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొపెసర్ ఆర్. లింబాద్రి పాల్గొంటారని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. రామ్ మోహన్ రెడ్డి, వర్కు షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. లింగన్న తెలిపారు. ఇందులో బాగంగా కళాశాలలో వర్క్ షాప్ బ్రోచర్ ను విడుదల చేశారు. కార్యక్రమంలో సిఓఈ శ్రీభరత్ రాజ్, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సత్యవరప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ ఎన్.జ్యోతి, డివి కుమారస్వామి, ఏ. సుమన్ తదితరులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలకు స్పష్టతను ఇస్తుందని అన్నారు.

దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ముప్పగంగారెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోనీ గుడి తాండ, బైరాపూర్ తదితర గ్రామాల్లో జిల్లా కిసాన్ ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్ప గంగారెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ఇందిరమ్మ మనుమడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి అండదండలతో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనిత ప్రతాప్ సింగ్,ముదక్పల్లీ మాజీ సర్పంచ్ రాధా కిషన్, మాజీ జెడ్పిటిసి మోహన్ కేతవత్, శ్రీనివాస్ రెడ్డి, వసంతరావుకాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

సాఫ్ట్‌బాల్‌లో మెళకువలు నేర్చుకోవాలి

- జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి ముత్తన్న



శిక్షణా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులతో ముత్తన్న

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టపల్లి క్రీడ మైదానంలో జిల్లా యూత్ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేసవి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం జిల్లా యూత్, స్పోర్ట్స్ అధికారి ముత్తన్న పరిశీలకులుగా విచ్చేసి క్రీడాకారులకు సాఫ్ట్ బాల్ క్రీడ పరికరాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్కంటి గంగా మోహన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ బాల్‌లో జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. ఈ శిక్షణ శిబిరాల్లో సాఫ్ట్‌బాల్ క్రీడలో మెళకువలు నేర్చుకొని జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ కబడ్డీ కోచ్ ప్రశాంత్, సురేష్, శిక్షణ శిబిరం కోచ్ మర్కంటి గంగా మోహన్, జిల్లా కోచ్ హెచ్.అనికేత్, సీనియర్ క్రీడాకారులు సెంథిల్, అంజలి, గంగాధర్, వినయ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పుస్తకావిష్కరణ సభ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

సంస్కార భారతి ఇందూరు ఆధ్వర్యంలో ఇందూరు జిల్లా కవులు, కవయిత్రులతో రూపొందించబడిన అయోధ్య వైభవం పుస్తకావిష్కరణ సభ బుధవారం ఉంటుందని సంస్కార భారతి కార్యాధ్యక్షుడు ప్రముఖ కవి గంట్యాల ప్రసాద్, రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ లు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ గంట్యాల ప్రసాద్ మాట్లాడుతూ... ఈ సభ నిజామాబాద్ బస్టాండ్ ప్రక్కన గల హరిచరణ్ మార్వాడి విద్యాలయంలో సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. కవులు, కవయిత్రులు, కళాకారులు, సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ మంగళవారం నాటితో ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో వరుసగా రెండవ రోజైన మంగళవారం సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అదనపు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్ల రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి తరపున ప్రతినిధులు హాజరయ్యారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ జిల్లాలో గల ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ల సెకండ్ ర్యాం డమైజేషన్ సోమ వారం పూర్తి కాగా, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరి ధిలో కమిషనింగ్ సంద ర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన ఈవీఎంల స్థానంలో అదన ంగా కేటా యించబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు మంగళవారం రెండవ విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించారు. కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బీ.యూలు 4, సీ.యూలు 27, వివి.ప్యాట్లు 4 అదనంగా కేటాయించగా, జగిత్యాల సెగ్మెంట్ పరిధిలో బీ.యూలు 4, సీ.యూలు 22, వివి.ప్యాట్లు 4 అదనంగా కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ అదనపు సీ.యూ లు సెక్టోరల్ అధికారుల వద్ద రిజర్వ్ లో ఉంచడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే సీ.యూలను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు



మాట్లాడుతున్న కలెక్టర్

బీజేపీకి బుద్ధి చెప్పాలి

- జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం..
- కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంఛార్జి ముత్యాల సునీల్ రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి టి.జీవన్ రెడ్డితో కలిసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం మండలకేంద్రంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లో ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక లోటును పూడుస్తున్నట్టు తెలిపారు. గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

పార్లమెంట్ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజుకు కనీస వేతనం రూ.400 రూపాయలు వచ్చే విధంగా సంవత్సరానికి రూ.40 వేలు ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల సాయం అందే విధంగా నారీ న్యాయ్ పేరుతో కాంగ్రెస్ గ్యారంటీ ఉందని అన్నారు. అలాగే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని తెలిపారు. గల్ఫ్ లో చనిపోయిన కుటుంబాలకు రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. నియంతలా వ్యవహరిస్తున్న బిజెపిని ఓడించి వారికి గట్టిగా బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ముస్కు మోహన్ రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్కు రాజేశ్వర్, బద్దం సాగర్ రెడ్డి, ఏట్టెం మహేష్, పోల ప్రవీణ్, డీసీసీ డెలిగేట్ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, రాజ్ కుమార్, ఏలేటి విజయ్, మల్లారెడ్డి, అబ్రార్, గోపి, లోక సుభాష్, ప్రశాంత్, ముస్కు శ్రీను నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలి

- ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



యువ సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-భీంగల్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం లోని సహస్ర ఫంక్షన్ హాల్ లో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర బాబు అధ్వర్యంలో యువ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి , రాష్ట్ర ఇంచార్జ్ సురభి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశం కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి చెందుతుందని కనుక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఇందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ బాద్యులు సునీల్ రెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్లమెంట్ ఇంచార్జ్ రామూర్తి గోపి ,జిల్లా అధ్యక్షులు విక్కీ యాదవ్ , సహచర నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రీతం. జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్ , మండల అధ్యక్షులు, గ్రామ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు

కేంద్రంలో బిజెపిని గద్దె దించాలి



అభివాదం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవాలన్న మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ కావాలన్నా కేంద్రంలో బిజెపిని గద్దె దించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావుతో కలిసి చెన్నయ్య విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని దళిత బహుజనులను చెన్నయ్య కొరారు. గతంలో ఎస్సీ, ఎస్టీల చట్టాన్ని అవమానించడంతో పాటు రాజ్యాంగాన్ని మారుస్తాం అన్న బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఓటమికి మాలలంతా విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటం తో పాటు సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి దళిత సమాజాన్ని కెసిఆర్ మోసం చేశారని అన్నారు. సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, జిల్లా నాయకులు దేవేందర్, సూర్య కాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం

నవతెలంగాణ-ఆర్మూర్

కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, మహిళ, దళిత వ్యతిరేక బిజెపిని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి దాసు ప్రజలను కోరారు. పట్టణంలోని శ్రామికనగర్ ఆదర్శనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోడీ 2022 నాటికి రైతుల ఆదాయం డబుల్ చేస్తామని మాట ఇచ్చి, రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలతో రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు. పది సంవత్సరాల్లో లక్ష మంది రైతులు అప్పులతో అశువులు బాశారని ఆయన తెలిపారు. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు, 10 సంవత్సరాలకు 20కోట్లు ఉద్యోగాలు ఇవ్వాలి కానీ ఏడు లక్షలు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి, ఇంకా 10లక్షలు ఉద్యోగ ఖాళీలు ఉన్న ఎందుకు భర్తీ చేయలేదని ఆయన మోడీ సర్కార్‌ను ప్రశ్నించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని బాండ్ పేపర్ రాసిఇచ్చిన అరవింద్‌కు ఐదేళ్లుగా నిజామాబాద్‌లో జాగానే దొరకలేదా?. ఇప్పుడు ఎన్నికల తర్వాత ఏర్పాటు చేస్తామంటే మిమ్మల్ని ఎలా నమ్మాలని ఆయన నిలదీశారు. బేటి పడావో.. బేటి బచావో నినాదం ఇచ్చిన బిజెపి 10 ఏళ్ల పాలనలో అమ్మాయిలు చదువులకు దూరమై, అత్యాచారాలకు బలై అవస్థలు పడుతుంటే నేరస్తులకు అండగా నిలిచిన మోడీ సర్కార్‌ను ఎందుకు ఓడించకూడదని ప్రశ్నించారు. కార్మికుల ఉపాధి భద్రత, స్వదేశీ జపం చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మరణశాసనం విధించినందుకు ఓటు వేయాలా?. కుల, మతపరమైన వెనుకబడిన వారికి రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేస్తామన్నందుకు మద్దతు ఇవ్వాలా? అని మోడీ ప్రభుత్వాన్ని దాసు ప్రశ్నించారు. ఈ పదేళ్లలో 411 మంది ఎమ్మెల్యేలను కొని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూల్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన బిజెపికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు. దేశంలో ఉన్న 75 కోట్ల బీసీలకు ఉపయోగపడే కులగనను వ్యతిరేకించిన బిజెపిని ఎందుకు ఓడించకూడదు? రెండు శాతం పేదలున్న ఆధిపత్య కులాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చి, 50 శాతం పేదలున్న బీసీలకు రిజర్వేషన్లు 27 శాతానికి మించకుండా కుట్రలు చేస్తున్నందుకు సహించాలా అని అన్నారు. అంబానీ ఆదాని కంపెనీలకు 16 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేసి రైతులకు కార్మికులకు 18 లక్షల రుణాలు మాఫీ ఎందుకు చేయలేదని దాసు మోడీ సర్కార్‌ను ప్రశ్నించారు. ప్రజా సంపదను కొల్లగొట్టి, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తూ, ప్రశ్నించే గొంతుకలను నిర్బంధిస్తూ, నియంతృత్వ పోకడలతో ఫాసిస్టు చర్యలకు పాల్పడుతున్న బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించాలని దాసు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. క్యాంపెయిన్‌లో న్యూ డెమోక్రసీ నాయకులు సూర్య శివాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పసుపు బోర్డు పేరుతో
మోసం చేసిన అరవింద్‌ను ఓడించాలి

- కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పసుపు బోర్డు పేరుతో గత పార్లమెంట్ ఎన్నికలలో గెలిచిన అరవిందు 5 సంవత్సరాలుగా మనలను మోసం చేస్తూనే ఉన్నారని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి మోసం చేయుటకు మన ముందుకు వస్తున్నారని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డి అన్నారు.. మంగళవారం పట్టణంలోని పివిఆర్ భవన్ యందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో ఉందని ,కార్నర్ మీటింగ్కు హాజరు కానున్నట్లు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో తెలంగాణ రాష్ట్రంలో గాని ,లేదా దేశంలో ఏ ఇతర రాష్ట్రాల్లో కానీ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్దిష్ట ప్రతిపాదన లేదని,, విధి విధానాలు బడ్జెట్ కేటాయింపులు ఏమి లేనప్పుడు మన ప్రాంతంలో పసుపు బోర్డు ఏర్పాటయిందని ప్రచారం చేసుకోవడంలో అరవిందు అబద్ధాల కోరని అన్నారు ...20 18 అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిన కెసిఆర్ పసుపు పంట గురించి తాను చేసిన వాగ్దానం నిలబెట్టుకోలేదని,, విజయంతో కెసిఆర్ కండ్లు నెత్తికెక్కి పసుపు సమస్యను మాట్లాడడానికి సిద్ధంక లేక 20 19 పార్లమెంట్ ఎన్నికలలో రైతులు తమను మోసం చేసిన కేసీఆర్ కూతురు కవితకు బుద్ధి చెప్పాలని భావించి గత పార్లమెంట్ ఎన్నికలలో పసుపు రైతుల పోరాటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయిందని ,,పార్లమెంట్ ఎన్నికలలో ఒక్క 170 మంది పసుపు రైతులు నామినేషన్ వేసి కెసిఆర్ చేసిన మోసాన్ని జోరుగా ప్రచారం చేయడంతో కవిత ఓటమికి దారితీసిందని అన్నారు. ఈ రైతు ఏ సంఘం అడగకముందే తాను గెలిచిన ఐదు రోజులలో పసుపు బోర్డు తెస్తానని,, క్వింటాలు పసుపు కు 15వేల మద్దతు ధర ఇప్పిస్తానని రాతపూర్వకంగా వాగ్దానం చేసి గెలిచిన అరవింద్ ఓ డదాటే వరకు ఓడ మల్లయ్య ,,ఓడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్న చెందాగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ,,నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, ఎంపిపి పస్కా నరసయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్ ,పండిత్ పవన్ ,సంజయ్ సింగ్ బబ్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నేడు నిర్వహించే ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం విజయవంతం చేయండి అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు సర్ హెన్రీ డ్యూనాంట్ జన్మదినం సందర్భంగా జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి పద్మావతి హాజరవుతారని తెలిపారు. ఇదే రోజున తలసీమియా దినోత్సవం జరుపుకుంటాం అని అన్నారు. రక్త కొరతను దృష్టిలో ఉంచుకొని తలసీమియా వ్యాధి పిల్లల కోసం స్వచ్ఛంద రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. యువకులు, ఉద్యోగస్తులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. బాల్ భవన్‌లో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన పిల్లలకి, బహుమతుల ప్రదానం చేస్తారని తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | మే 8, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ అభ్యర్థికి మనందరం ఓటు వెయ్యాలి

- చందూర్ జడ్పీటీసీ అంబర్‌సింగ్ ప్రచారం



ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-వర్ని(చందూర్)

కాంగ్రెస్ అభ్యర్థికి మనందరం ఓటు వెయ్యాలని చందూర్ జడ్పీటీసీ అంబర్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు చేతి గుర్తు అని వృద్ధులకు చూపిస్తూ ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్, సాయిలు, బాలకిషన్‌గౌడ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఐలాపూర్‌లో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓటు వేసి గెలిపించాలని వారు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ కరపత్రాలను అందజేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశానుసారం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 6 గ్యారంటీలు అమలు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు అందించారు. తమ విలువైన ఓటును చేతి గుర్తుకు వేసి సురేష్ శెట్కార్‌ను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేవేందర్, వెంకట్‌గౌడ్, రాము, కార్యకర్తలున్నారు.

పాఠశాలలు తెరిచేలోపు
పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన పనులను పాఠశాలలు తెరిచేలోపు పూర్తి చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం టేక్రియాల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, మున్సిపాలిటీ నర్సరీని, టేక్రియాల్ చౌరస్తాలో ఉన్న అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి పాఠశాలలో చేపడుతున్న మరమ్మతు, ప్రహరీగోడ మరమ్మతు పనులు టాయిలెట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం మున్సిపల్ నర్సరీలో పెంచుతున్న వట్టివేరు మొక్కలను పరిశీలిస్తూ ఔషధ గుణాలు కలిగిన ఈ మొక్క ప్రాశస్త్యం పట్ల ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. ఈ మొక్కను చెరువు కట్టలపై పెంచడం వల్ల చెట్టు వేర్లు 10, 15 అడుగుల వరకు కిందికి వెళ్లి బుంగ పడకుండా కట్ట బలంగా ఉంటుందని అన్నారు. అనంతరం టేక్రియాల్ చౌరస్తాలో గల అంతర్ జిల్లా చెక్‌పోస్టును సందర్శించి స్టాటిక్స్ సర్వేలెన్స్ బృందంతో మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఇంజనీరింగ్ అధికారులు సుబ్బారాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవు దినం..

ఈ నెల 13న లోక్‌సభకు జరగనున్న పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలకు, సంస్థలకు ఈ సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. కాగా పోలింగ్ కేంద్రాలుగా, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలుగా ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఉపయోగిస్తున్న విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 12న (ఆదివారం) సెలవు దినంగా ప్రకటించిందని ఆయన తెలిపారు. పోలింగ్ నిర్వహణకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా, ఓటరు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో గత రెండు, మూడు నెలలుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

- అడవి పందులు అడ్డు రావడంతో ప్రమాదం



నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ముస్తాపూర్ గ్రామ శివారులో గత గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన జగదీష్ (32) తన స్నేహితుడు విజయ్‌తో కలిసి గత గురువారం కామారెడ్డి నుంచి కళ్యాణి గ్రామానికి వెళ్తుండగా ముస్తాపూర్ గ్రామ శివారులో అడవి పందులు ఎదురుగా రావడంతో బైక్ అదుపుతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో జగదీష్ తలకు తీవ్ర గాయాలు కాగా.. అపస్మారక స్థితికి చేరుకున్నాడు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతునికి భార్య, 7 నెలల కూతురు ఉన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా కాంగ్రెస్

- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



షబ్బీర్ అలీని సన్మానించిన పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ సలహాదారులతో భిక్కనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని, నామినేటెడ్ పదవులలో ఆర్యవైశ్యులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, అందే దయాకర్‌రెడ్డి, సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు, భిక్కనూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చని బీజేపీ

- ధరలను పెంచి ప్రజలను మోసం చేసింది
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

మాయమాటలతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చేసి అన్నింటిపై అధిక ధరలు పెంచి ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు, ఎరువుల ధరలు పెంచి ప్రజలను నిండా ముంచిందని అన్నారు. అలాగే జీఎస్టీ పేరుతో సంవత్సరానికి నెలలకు లక్షల కోట్ల రూపాయలను వసూలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.500బోనస్‌తో పాటు రూ.3000 కనీస మద్దతు చెల్లిస్తామని అన్నారు. బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత తమదేనని అన్నారు. చెరుకు రైతులకు ప్రోత్సహించి చెరుకు పండించి చెరుకు ఫ్యాక్టరీని నడిపించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. డిసెంబర్ తర్వాత జరిగే పెళ్లిళ్లకు రూ.లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం అందించే సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామన్నారు. గృహాలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ బిజెపి రెండు ఒక్కటేనని, వారి మోసపూరిత మాటలను మునగవద్దని అన్నారు. నిరుపేదలకు పక్కా ఇండ్లు, బీడీ కార్మికులకు రూ. 4000 పింఛన్ అందిస్తామన్నారు. సాలురా మంజీరాపై ఎత్తిపోతల పథకం నిర్మించి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే దేశంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత హామీలకు మరోసారి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నాయకులు మందర్న రవి, నాగేశ్వరరావు, అల్లే జనార్దన్, అల్లె రమేష్, బుయన్ సురేష్, నరేందర్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

ఈనెల 11న కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని దోమకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి తిరుమల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్‌కు మద్దతుగా 11వ తేదీన ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు అబ్రబోయిన స్వామి, పల్లె రామస్వామి గౌడ్, శ్రీకాంత్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ ఐరేని నరసయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నల్లపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధుసూదన్, గోపాల్‌రెడ్డి, పిన్నెం నాగేంద్రవర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. విపరీతమైన ఎండల కారణంగా బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులు, గ్రామస్తుల దాహార్తిని తీర్చడానికి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సుదర్శన్, దశరథం, మురళి, శ్రీనివాస్, భూమయ్య, సాయికృష్ణ, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-2025 విద్యాసంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బిఏ, బీకాం, బీఎస్సీ, ఎంపీసీ, బిజెడ్సి, కంప్యూటర్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మే 6వ తేదీ నుంచి 25 వరకు దోస్త్ ద్వారా ఆన్లైన్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బిఏ అడ్మిషన్ల కోసం 9492795524, బీఎస్సీ అడ్మిషన్ల కోసం 9490007424, బీకాం అడ్మిషన్ల కోసం 9701155512, 9492795795 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ప్రతి తండానూ గ్రామపంచాయతీగా మార్చాం



మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నిజాంసాగర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి తండానూ గ్రామపంచాయతీగా మార్చామని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి బిఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ గత పది సంవత్సరాల నుంచి నిజాంసాగర్ మండలానికి గానీ నిజాంసాగర్‌లోని గ్రామాలలోకి గాని వచ్చి చూసింది లేదని విమర్శించారు. అతను పని చెయ్యలేనందునే కెసిఆర్ టికెట్ ఇవ్వవద్దని నిర్ణయించుకున్నాడని, అందుకనే అతను రాత్రికి రాత్రే బీజేపీలో చేరాడని తెలిపారు. అతను కేవలం అతని ఆస్తులు కాపాడుకోవడం కోసమేనని, కానీ ప్రజల సమస్యపై అతనికి అవసరం లేదని స్పష్టంచేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ దఫెదర్ రాజు మాట్లాడారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, సొసైటీ చైర్మన్లు వాజిద్ అలీ, నరసింహారెడ్డి, కళ్యాణి, విఠల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ ప్రచారంతో కాంగ్రెస్ బలపడేనా..?

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండల జడ్పీటీసీ, జడ్పీ ఫోరమ్ లీడర్ అంబర్‌సింగ్ గతంలో చందూర్ మండల జడ్పీటీసీగా గెలుపొందారు. జడ్పీ ఫోరమ్‌గా జిల్లాలో ఒకే అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీని ఎదిరించారు. జడ్పీటీసీ నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం నియోజకవర్గం నుంచి ప్రయత్నించిన 15 మందిలో ఆయన కూడా ఉన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డితో వర్గపోరు ఏర్పడింది. చందూర్ మండల కాంగ్రెస్ కమిటీని ఎన్నిక చేయటానికి వచ్చిన తనకు జడ్పీటీసీగా కనబడటం లేదా అని కొంత అసహనం సైతం వ్యక్తం చేశారు. అయితే దీంతో చందూర్ మండల కాంగ్రెస్ ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి పక్షన ప్రచారం కొనసాగలేదు. మొత్తంమీద ఈ విషయం కాంగ్రెస్ అధిష్టానం వరకు వెళ్లడంతో మంగళవారం జడ్పీటీసీ ప్రచారం నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ ప్రచారంలో ఊపందుకుంది.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 706కు చేరిక

నవతెలంగాణ-మద్నూర్

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జుక్కల్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును ఎన్నికల సిబ్బంది వినియోగించుకుంటున్నారు. మంగళవారం నాటికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 706కు చేరినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు మద్నూర్ తహసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ హక్కును వినియోగించుకుంటున్న ఎన్నికల సిబ్బంది

కేసీఆర్ బస్సుయాత్రకు తరలిన పలువురు

నవతెలంగాణ-విలేకరుల బృందం

జుక్కల్ : మండలంలలోని చిన్నఎడ్గి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్రకు మంగళవారం భారీగా తరలివెళ్లినట్టు బీఆర్ఎస్ నాయకుడు కాంబ్లె బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను తుంగలో తొక్కి మాట తప్పిన కాంగ్రెస్ నాయకులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం కాబోంతోందని చెప్పారు. అధికారం చేపట్టిన నాలుగు నెలలకే ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. బస్సుయాత్రకు చిన్నఎడ్గి గ్రామస్థాయి నాయకులు నాగ్‌నాథ్ పటేల్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభకు నాగిరెడ్డిపేట్ నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. కామారెడ్డి తరలిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్దయ్య, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాల నుంచి కేసీఆర్ బస్సుయాత్రకు వెళ్లినట్టు క్రేమాజీకల్లాలీ మాజీ సర్పంచ్ సుంకరి వెంకన్న తెలిపారు. జుక్కల్, బస్వాపూర్, కౌలాస్, మహమ్మదాబాద్, పడంపల్లి, ఖండేబల్లూర్, మైబాపూర్ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు వాహనాల్లో కామారెడ్డి జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు.

మద్నూర్ : మండలంలోని మేనూర్, పెద్దఎక్లారా గ్రామాల నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బస్సు యాత్రకు బయలుదేరి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వై.గోవింద్, మహిళా నాయకురాలు సరస్వతి ఆధ్వర్యంలో ఇరు గ్రామాల నుండి భారీ ఎత్తున తరలివెళ్లారు.

ఎల్లారెడ్డి(లింగంపేట్) : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్రకు ఎల్లారెడ్డి, లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కామారెడ్డికి తరలివెళ్లారు.

రామారెడ్డి : జిల్లా కేంద్రంలో తలపెట్టిన కేసీఆర్ కార్నర్ సమావేశానికి మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.



జుక్కల్ : బస్సుయాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు



నాగిరెడ్డిపేట్‌లో...

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NIZAMABAD
ARB. No. 131 OF 2024

Between:
KANAKADURGA CHIT FUNDS PVT. LTD., ARMOOR- BRANCH, ... Disputant
And
Sri. RAJ PUROHIT GOTHAM & Others ....Opponents

1. RAJ PUROHIT GOTHAM, S/o. BHAWAR LAL, Aged About: 31 Years, Occ: Business, R/o. H.No:3-1-18/3, Saidabad Colony, Armoor, Nizamabad.
2. SYED FAYAZ, S/o. RABBANI SYED, Aged About 49 Years, Occ: Sr Assistant Of Police Dept, O/o Nizamabad, R/o. H.No:6-2-143, Barkatpura, Nizamabad.
4. RAJPUROHITH NARPATH LAL, S/o.BHAWAR RAJPUROHITH, Aged About 36 Years,Occ: Business, R/O.H.No:1-1-26/41/1/2/2, Journalist Colony, Armoor, Nizamabad.
5. NAKAL SINGH, S/o. MAL SINGH, Aged About 25 Years, Occ: Business, R/o. H.No: 1-1-26/41/1/2/2, Journalist Colony, Armoor, Nizamabad.
6. PUROHIT MADAN, S/o. BAWAR SINGH PUROHIT, Aged About 22 Years, Occ: Business, R/o. H.No:1-1-26/41/1/2/2, Journalist Colony, Armoor, Nizamabad.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on. 15-05-2024 at 11:30 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

// BY ORDER OF THIS OFFICE //
sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NIZAMABAD

PUBLIC NOTICE

This is to inform the general public, Banks and all financial institutions, that **Sri Nevuri Manikanta** S/o. Nevuri Satyanarayana Goud, aged about (25) years, Occ: Pvt-Employee, R/o H. No: 1-91/49, Mullangi (B) Village, Makloor Mandal, District Nizamabad, who is the owner of the schedule property "The Existing open Place, bearing G.P. No. (1-91/49), vide Assessment No. 204, admeasuring 235.55 Sq. yards or 196.94 Sq. meters, Situated at MULLANGI (B) Village Mandal Makloor, District Nizamabad, within the Grampanchayath limits of Mullangi (B) Village, Registration Sub-District Nizamabad Rural and Registration District Nizamabad", who acquired through a registered Sale Deed Document No. 3806/2023, Dated: 29-04-2023, SRO Nizamabad Rural. From his Vendor Sri Nevuri Satyanarayana Goud S/o. Late Nevuri Nara Goud.

Sri Nevuri Manikanta S/o. Nevuri Satyanarayana Goud approached my client Bank **"RBL Bank LTD"** for availing certain credit facilities by creating equitable Mortgage on the above Schedule Property in favor of my client bank. By Registering Deposit of Title Deeds, offering the above schedule property as a collateral security.

Hence the General Public hereby informed that, whoever, having any objections, claims or right over the said property, the same may be informed to the undersigned within (07) days from the date of publication of this notice.

Date: 07-05-2024.
Nizamabad

R. Sri Rama Goud,
Advocate,
3-3-276, Padma Nagar Road No.4, Phulong-Varni Road, Besides Chaitanya Public School,
Nizamabad,
Cell No. 9440415406.

PUBLIC NOTICE

This is to inform the general public, Banks and all financial institutions, that Smt. Thungapally Swapna W/o Thungapally Srinivas, aged about (35) years, Occ: Housewife, R/o H. No: 1-89, Madhapur Village, Makloor Mandal, District Nizamabad, who is the owner of the schedule property "The Existing C.T. Roofed Residential house with open Place, bearing G.P. Door No. (1-91), Assessment No. 177, admeasuring total site area: 190.55 Sq. yards or 159.31 Sq. meters, and C.T. Roofed Plinth area: 263.62 Sq. feet, Situated at MADHAPUR Village H/O. Makloor Village Shivar, Mandal Makloor, District Nizamabad, within the Grampanchayath limits of Madhapur Village, Registration Sub-District Nizamabad Rural and Registration District Nizamabad", who acquired through a registered Gift Settlement Deed Document No. 10930/2023, Dated: 28-12-2023, SRO Nizamabad Rural. From her Husband Sri Thungapally Srinivas S/o. Thungapally Chinaiah.

Smt. Thungapally Swapna W/o. Thungapally Srinivas approached my client Bank **"RBL Bank LTD"** for availing certain credit facilities by creating equitable Mortgage on the above Schedule Property in favor of my client bank. By Registering Deposit of Title Deeds, offering the above schedule property as a collateral security.

Hence the General Public hereby informed that, whoever, having any objections, claims or right over the said property, the same may be informed to the undersigned within (07) days from the date of publication of this notice.

Date: 07-05-2024.
Nizamabad

R. Sri Rama Goud,
Advocate,
3-3-276, Padma Nagar Road No.4, Phulong-Varni Road, Besides Chaitanya Public School,
Nizamabad,
Cell No. 9440415406.